Namasthe Telangana 01-16/08/17.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

# సాకారానికి చేరువగా మెట్రోరైలు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** నగర ప్రజల మెట్రోరైలు కల త్వరలో సాకారం కానున్నదని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మియాపూర్ నుంచి నాగోల్ వరకు 30 కిలోమీటర్ల మేర ప్రయాణాన్ని నవంబర్ చివరి వరకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశించినట్టు ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బేగంపేటలోని మెట్రోరైలు భవన్‌లో ఇతర ఉద్యోగులు, సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు 13 కిలోమీటర్లు, నాగోల్ నుంచి అమీర్‌పేట వరకు 17 కిలోమీటర్ల వరకు మెట్రోరైలు రెండు స్ట్రెచ్‌లను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్‌సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీర్ కే లక్ష్మణ్, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, జనరల్ మేనేజర్ బీన్ రాజేశ్వర్ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Scanned by CamScanner